చదువు

10 ■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

బుధవారం జూన్ 28, 2023

ఇంజినీరింగ్ చేశాక...

మెకానికల్ ఇంజినీరింగ్ చేశాను. జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు చేయాలనివుంది. ఏడాది వ్యవధి కోర్సులున్నాయా? – ఎ.రాజు, మచిలీపట్నం

■ ఐటీ, కంప్యూటర్ సైన్స్ ఉద్యోగ విప్లవాల తరువాత సంప్రదాయ కోర్సులైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లాంటి కోర్సులు చదివినవారికి ఉద్యోగావకాశాలు బాగా తగ్గిపోయాయి. ఇలాంటి సంప్రదాయ కోర్సులు చదివినవారు క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగం పొందలేకపోతే, కాలేజ్ నుంచి బయటకి వచ్చాక సొంతంగా ఉద్యోగాలు సంపాదించడం చాలా కష్టంగా ఉంది. ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగం పొందాలంటే నైపుణ్యాలు మెరుగుపర్చుకోవడం చాలా అవసరం. ఆసక్తి ఉంటే ఏవైనా స్వల్పకాలిక ప్రోగ్రామింగ్ కోర్సులు నేర్చుకొని ఐటీ రంగంలో ఉద్యోగావకాశాల కోసం ప్రయత్నించండి. డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, బిజినెస్ అనలిటిక్స్ లాంటి కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం ఉంది. మెరుగైన ఉపాధి అవకాశాల కోసం ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల నుంచి ఎంబీఏ చేసే అవకాశం కూడా ఉంది. మెకానికల్ ఇంజినీరింగ్‌లోనే స్వల్పకాలిక కోర్సుల విషయానికొస్తే- ఆటో క్యాడ్, త్రీడీ ప్రింటింగ్, మెకట్రానిక్స్, ప్రొడక్ట్ డిజైన్, ప్రెడిక్టివ్ మెయింటెనెన్స్, డీప్ లెర్నింగ్, మెషిన్ లెర్నింగ్ విత్ పైతాన్, రోబోటిక్ ఆపరేటింగ్ సిస్టం, మ్యాట్ ల్యాబ్, సిగ్నల్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, డిజైన్ ఆఫ్ మౌల్డ్స్ లాంటి కోర్సులు చేయొచ్చు. మరిన్ని స్వల్పకాలిక కోర్సుల వివరాల కోసం సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ వెబ్‌సైట్ సందర్శించండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

జీజీహెచ్, కాకినాడలో 97 స్టాఫ్ నర్స్‌లు

కాకినాడలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాంట్రాక్ట్ ప్రాతిపదికన 97 స్టాఫ్ నర్స్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. స్టాఫ్ నర్స్ (జీఎన్ఎం): 43 2. స్టాఫ్ నర్స్ (బీఎస్సీ నర్సింగ్): 28
3. స్టాఫ్ నర్స్ (ఎమ్మెస్సీ నర్సింగ్): 26

అర్హత: జీఎన్ఎం/ బీఎస్సీ(నర్సింగ్)/ ఎమ్మెస్సీ (నర్సింగ్).
వయసు: 01-07-2023 నాటికి 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, పని అనుభవం ఆధారంగా.
దరఖాస్తు రుసుము: ఓసీ/ బీసీ అభ్యర్థులకు రూ.400. ఈడబ్ల్యూఎస్/ ఎస్టీ/ ఎస్సీ/ పీహెచ్ అభ్యర్థులకు రూ.200.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను కాకినాడ జీజీహెచ్ కార్యాలయంలోని నిర్దిష్ట కౌంటర్లలో సమర్పించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 30-06-2023.
వెబ్‌సైట్: https://kakinada.ap.gov.in/

ప్రవేశాలు

సి-డాక్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాలు

పుణెలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇవి 24 వారాల వ్యవధిగల ఫుల్ టైం కోర్సులు.
శిక్షణ కేంద్రాలు: బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, కోల్‌కతా, ముంబయి, నవీముంబయి, తిరువనంతపురం, నోయిడా, న్యూదిల్లీ, గువాహటీ, పట్నా, సిల్చార్, భువనేశ్వర్, ఇందౌర్, జైపుర్, కరాద్, నాగ్‌పుర్, పుణె.

1. అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ 2. బిగ్ డేటా అనలిటిక్స్
3. ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్
4. ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ
5. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 6. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్
7. వీఎల్ఎస్ఐ డిజైన్ 8. మొబైల్ కంప్యూటింగ్
9. అడ్వాన్స్‌డ్ సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్
10. జియోఇన్ఫర్మేటిక్స్ 11. రోబోటిక్స్ అండ్ అలైడ్ టెక్నాలజీస్
12. హెచ్‌పీసీ సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్
13. ఫిన్‌టెక్ అండ్ బ్లాక్‌చెయిన్ డెవలప్‌మెంట్
14. సైబర్ సెక్యూరిటీ అండ్ ఫోరెన్సిక్స్

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: కామన్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, దరఖాస్తు గడువు: 05-07-2023.
కామన్ అడ్మిషన్ టెస్ట్: 15-07-2023, 16-07-2023.
పరీక్ష ఫలితాల వెల్లడి: 28-07-2023.
వెబ్‌సైట్: https://www.cdac.in/

నిమ్‌హాన్స్, బెంగళూరులో యూజీ కోర్సులు

బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్‌హాన్స్) అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. కోర్సు- సీట్ల వివరాలు...

1. బీఎస్సీ అనస్థీషియా టెక్నాలజీ: 11
2. బీఎస్సీ నర్సింగ్: 85 3. బీఎస్సీ రేడియోగ్రఫీ: 11
4. బీఎస్సీ క్లినికల్ న్యూరోఫిజియాలజీ టెక్నాలజీ: 07
5. సర్టిఫికెట్ల కోర్సు న్యూరోపాథాలజీ టెక్నాలజీ: 02
6. పోస్ట్ బేసిక్ డిప్లొమా ఇన్ సైకియాట్రిక్ మెంటల్ హెల్త్ నర్సింగ్: 45
7. పోస్ట్ బేసిక్ డిప్లొమా ఇన్ న్యూరోసైన్స్ నర్సింగ్: 09 సీట్లు

అర్హత: కోర్సును అనుసరించి 12వ తరగతి (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లిష్), డిప్లొమా, డిగ్రీ, రిజిస్టర్డ్ నర్స్, బీఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ప్రవేశ పరీక్ష, ఒరిజినల్ సర్టిఫికెట్ల తనిఖీ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు రూ.1000; ఎస్సీ/ ఎస్టీ కేటగిరీలకు రూ.750; దివ్యాంగులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07.07.2023.
వెబ్‌సైట్: https://nimhans.ac.in/

ఆర్మీ నర్సింగ్ కళాశాలల్లో బీఎస్సీ నర్సింగ్

భారతీయ సైన్యం...దేశవ్యాప్తంగా ఉన్న అయిదు కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆఫ్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (ఏఎఫ్ఎంఎస్)లో ప్రారంభమయ్యే నాలుగేళ్ల బీఎస్సీ (నర్సింగ్)లో ప్రవేశానికి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
మొత్తం సీట్లు: 220
ఏఎఫ్ఎంఎస్, సీట్లు: కాలేజ్ ఆఫ్ నర్సింగ్, పుణె- 40, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కోల్‌కతా- 30, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, ముంబయి- 40, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, లఖ్‌నవూ- 40, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, బెంగళూరు- 40.
అర్హత: అవివాహిత/ విడాకులు తీసుకున్న/ చట్టబద్ధంగా విడిపోయిన/ వితంతువులైన మహిళా అభ్యర్థులు అర్హులు. కనీసం 50% మార్కులు సీనియర్ సెకండరీ పరీక్ష 10+2 (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లిష్). నీట్ (యూజీ) 2023లో అర్హత, కనిష్ఠ ఎత్తు 152 సెం.మీ. ఉండాలి.
వయసు: 01-10-1998- 30-09-2006 మధ్య జన్మించినవారై ఉండాలి.
సీటుకు ఎంపిక: నీట్ 2023 స్కోరు, జనరల్ ఇంటెలిజెన్స్/ జనరల్ ఇంగ్లిష్ టెస్ట్, సైకలాజికల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04-07-2023.
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in/

వాక్ ఇన్స్

కేంద్రీయ విద్యాలయలో టీచింగ్ పోస్టులు

హకీంపేటలోని కేంద్రీయ విద్యాలయం కాంట్రాక్ట్ ప్రాతిపదికన పార్ట్ టైమ్ టీచర్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. పీజీటీ (ఇంగ్లిష్) 2. టీజీటీ (హిందీ)
3. స్పెషల్ ఎడ్యుకేటర్ 4. స్టూడెంట్స్ కౌన్సెలర్

అర్హత: పోస్టుననుసరించి డిప్లొమా, డిగ్రీ, పీజీ, బీఈడీ, టెట్/ సీటీఈటీ. **ఇంటర్వ్యూ తేదీ:** 30/06/2023.
వేదిక: కేంద్రీయ విద్యాలయం, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, హకీంపేట్.
వెబ్‌సైట్: https://hakimpet.kvs.ac.in/

క్రీడా శిక్షణలో కెరియర్!

స్పోర్ట్స్ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటన

క్రీడలపై ఆసక్తి ఉన్నవారు, శిక్షకులుగా రాణించాలని ఆశించేవారు నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో చదువుకోవచ్చు. ఈ సంస్థ యూజీ, పీజీల్లో వివిధ క్రీడా కోర్సులు అందిస్తోంది. వాటిలో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. రాత పరీక్ష, ఫిట్‌నెస్ టెస్టులు, గేమ్ ప్రొఫిషియన్సీ, క్రీడల్లో నైపుణ్యం, వైవాల్లోని ప్రతిభతో అవకాశం కల్పిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: జులై 10 | **పరీక్ష తేదీ: జులై 18.** | **వెబ్‌సైట్: www.nsu.ac.in/admission**

ప్రత్యేకమైన చదువుల నిమిత్తం విభాగాల వారీ సంబంధిత సంస్థలను జాతీయ స్థాయిలో నెలకొల్పారు. అదే తరహాలో క్రీడలు, వాటి శిక్షణలో రాణించడానికి కేంద్ర యువజన, క్రీడామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇంఫాల్‌లో నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (ఎన్ఎస్‌యూ) 2018లో ప్రారంభమైంది. దీనికి కేంద్రీయ విశ్వవిద్యాలయ హోదా కల్పించారు. ఇప్పుడు దీన్ని ప్రపంచ సంస్థగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం కాన్‌బెర్రా, విక్టోరియా యూనివర్సిటీలు-ఆస్ట్రేలియా, రష్యన్ ఇంటర్నేషనల్ ఒలింపిక్ యూనివర్సిటీ-రష్యాలతో జోడీ కట్టింది. క్రీడలకు సంబంధించి విద్య, పరిశోధన, శిక్షణల్లో ఆధునికత దిశగా అడుగులేస్తోంది. ప్రతి కోర్సులోనూ 30 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు.

ఎమ్మెస్సీ స్పోర్ట్స్ కోచింగ్

(అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫుట్‌బాల్, షూటింగ్, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్)

వ్యవధి: రెండేళ్లు **సీట్లు:** 20
అర్హత: డిగ్రీతోపాటు స్పోర్ట్స్ కోచింగ్‌లో డిప్లొమా లేదా బీఎస్సీ స్పోర్ట్స్ కోచింగ్ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్.. వీటిలో ఎందులోనైనా 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత.
ప్రవేశం: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్, గేమ్ ప్రొఫిషియన్సీ, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్, వైవాతో అవకాశం కల్పిస్తారు. పరీక్షకు 100, ఫిజికల్ ఫిట్‌నెస్‌కు 20, గేమ్ ప్రొఫిషియన్సీకి 30, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్‌కి 30, వైవాకు 20 మార్కులు ఉంటాయి. పరీక్షలో జనరల్ అవేర్‌నెస్ 10, ఆప్టిట్యూడ్ 10, స్పోర్ట్స్ సైన్స్ 40, అభ్యర్థి ఎంచుకున్న స్పోర్ట్స్ స్పెషలైజేషన్‌లో 40 మార్కులకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 2 గంటలు.
కెరియర్: స్పోర్ట్స్ కోచ్‌లకు వారి నైపుణ్యాలను అనుసరించి జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో డిమాండ్ ఉంది. వీరు పాఠశాలలు, కళాశాలు, విశ్వవిద్యాలయాల్లో సంబంధిత క్రీడా శిక్షకులుగా రాణించవచ్చు. ఫిట్‌నెస్ సెంటర్లలో మేనేజర్ గానూ ఎదగవచ్చు. ప్రైవేటు క్రీడా కేంద్రాల్లో స్పోర్ట్స్ కోచ్‌గా అవకాశాలు అందుకోవచ్చు.

ఎంపీ స్పోర్ట్స్ సైకాలజీ

వ్యవధి: రెండేళ్లు **సీట్లు:** 15
అర్హత: 50 శాతం మార్కులతో బీపీఎడ్ లేదా బీఏ సైకాలజీ/ స్పోర్ట్స్ సైకాలజీ కోర్సులు పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. క్రీడల్లో ప్రాతినిధ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ప్రవేశం: పరీక్ష, వైవా, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్ ద్వారా. పరీక్షకు వంద, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్‌కి 30, వైవాకు 20 మార్కులు ఉంటాయి. పరీక్షలో స్పోర్ట్స్ అవేర్‌నెస్ 10, రీజనింగ్ 10, ఆప్టిట్యూడ్ 10, సైకాలజీ/స్పోర్ట్స్ సైకాలజీకి 70 మార్కులు కేటాయించారు. ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. వ్యవధి 2 గంటలు.
కెరియర్: వీరు క్రీడాకారులకు మెంటర్‌గా వ్యవహరించవచ్చు. క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, లక్ష్యం దిశగా అడుగులు పడేలా ప్రోత్సహించేది వీరే. ప్రభుత్వ, ప్రైవేటు స్పోర్ట్స్ అకాడమీలు, శిక్షణ కేంద్రాల్లో అవకాశాలుంటాయి.

ఎమ్మెస్సీ అప్లయిడ్ స్పోర్ట్స్ న్యూట్రిషన్

వ్యవధి: రెండేళ్లు **సీట్లు:** 15
అర్హత: 50 శాతం మార్కులతో న్యూట్రిషన్/ అప్లయిడ్ న్యూట్రిషన్/ హోం సైన్స్/ డైటెటిక్స్/ స్పోర్ట్స్ సైన్స్/ బయోకెమిస్ట్రీ/ జువాలజీలో యూజీ బీపీఈఎస్/ బీఎస్సీ స్పోర్ట్స్ కోచింగ్/ స్పోర్ట్స్ న్యూట్రిషన్ పూర్తిచేయాలి.
ప్రవేశం: పరీక్ష, వైవా, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్ ద్వారా. పరీక్షకు వంద, వైవాకు 20, స్పోర్ట్స్‌లో భాగస్వామ్యం/అనుభవానికి 30 మార్కులు ఉంటాయి. పరీక్షలో స్పోర్ట్స్ అవేర్‌నెస్, ఆప్టిట్యూడ్, రీజనింగ్‌లో 20, ఫిజియాలజీ 20, బయోకెమిస్ట్రీ 20, న్యూట్రిషన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్‌కు 40 మార్కులు. వ్యవధి 2 గంటలు.
కెరియర్: వీరు క్రీడాకారులకు న్యూట్రిషనిస్టులుగా వ్యవహరించవచ్చు. పబ్లిక్/ ప్రైవేటు స్పోర్ట్స్ అకాడెమీలు, స్పోర్ట్స్ ఏజెన్సీలు, ఫిట్‌నెస్ సెంటర్లు, వెల్‌నెస్ కేంద్రాలు, విద్యాసంస్థల్లో సేవలు అందించవచ్చు.

మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ (ఎంపీఈఎస్)

వ్యవధి: రెండేళ్లు **సీట్లు:** 30
అర్హత: బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ (బీపీఈఎస్) లేదా సమాన స్థాయి కోర్సులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత.
ప్రవేశం: పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్, గేమ్ ప్రొఫిషియన్సీ, వైవాలతో. పరీక్షకు వంద మార్కులు. ఇందులో స్పోర్ట్స్ అవేర్‌నెస్ 10, ఆప్టిట్యూడ్ 10, సబ్జెక్ట్ నాలెడ్జ్ 60, స్పోర్ట్స్ నాలెడ్జ్ 20 మార్కులకు.ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. వ్యవధి 2 గంటలు. ఫిజికల్ ఫిట్‌నెస్ 20, గేమ్ ప్రొఫిషియన్సీ 30, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్ 30, వైవా 20 మార్కులకు ఉంటాయి.
కెరియర్: వీరు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో స్పోర్ట్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్‌గా రాణించవచ్చు. ఫిట్‌నెస్ సెంటర్లు, ఆతిథ్యరంగం, హెల్త్ క్లబ్బుల్లోనూ అవకాశాలుంటాయి. పర్సనల్ ట్రైనర్లు, కోచ్‌లు, ఇన్‌స్ట్రక్టర్లుగా రాణించవచ్చు.

బీఎస్సీ స్పోర్ట్స్ కోచింగ్

వ్యవధి: నాలుగేళ్లు. వీరికి ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, బాక్సింగ్, హాకీ, షూటింగ్, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్‌ల్లో శిక్షణ అందిస్తారు. **సీట్లు:** 50
అర్హత: కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. ఏదైనా క్రీడలో అంతర్జాతీయ లేదా జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం ఉండాలి.
ప్రవేశం: పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్, గేమ్ ప్రొఫిషియన్సీ, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్ ద్వారా. పరీక్ష వంద మార్కులకు ఉంటుంది. ఇందులో జనరల్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, కరెంట్ అఫైర్స్‌ల నుంచి 40, ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ 30, స్పోర్ట్స్ నాలెడ్జ్‌లో 30 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. వ్యవధి 2 గంటలు. ఫిజికల్ ఫిట్‌నెస్ 40, గేమ్ ప్రొఫిషియన్సీ 30, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్‌కి 30 మార్కులు కేటాయించారు.
కెరియర్: వీరు జాతీయ సంస్థలు, ప్రైవేటు క్లబ్‌లు, పాఠశాలలు, శిక్షణ కేంద్రాలు, ఫిట్‌నెస్ సెంటర్లలో కోచ్, కోచింగ్ కన్సల్టెంట్‌గా సేవలు అందించవచ్చు.

బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ & స్పోర్ట్స్ (బీపీఈఎస్)

వ్యవధి: మూడేళ్లు. **సీట్లు:** 50
అర్హత: కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. ఏదైనా క్రీడలో అంతర్జాతీయ లేదా జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం ఉండాలి.
ప్రవేశం: పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్, గేమ్ ప్రొఫిషియన్సీ, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్స్ ద్వారా. పరీక్ష వంద మార్కులకు ఉంటుంది. ఇందులో జనరల్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, కరెంట్ అఫైర్స్‌ల నుంచి 40, ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ 30, స్పోర్ట్స్ నాలెడ్జ్‌లో 30 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. వ్యవధి 2 గంటలు. ఫిజికల్ ఫిట్‌నెస్ 40, గేమ్ ప్రొఫిషియన్సీ 30, స్పోర్ట్స్ అచీవ్‌మెంట్‌కి 30 మార్కులు కేటాయించారు.
కెరియర్: వీరు పాఠశాలలు, కళాశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులగా రాణించవచ్చు. ఫిట్‌నెస్ క్లబ్బులు, హెల్త్ క్లబ్బుల్లో సేవలు అందించవచ్చు. స్పోర్ట్స్ సెంటర్లలో కోచ్ గానూ కొనసాగవచ్చు.

సంతోషపు చిరునామా

ఖరీదైన బైకులు.. విలాస వస్తువులు.. విహారయాత్రలు.. సినిమాలు.. పార్టీలు.. వీటితో సంతోషం వస్తుందని కొంత మంది విద్యార్థులు భావిస్తుంటారు. అసలైన ఆనందానికి కారణమయ్యేవి ఇవేనా?

ప్రేరణ

ఇంజినీరింగ్ చదువుతున్న తుషార్‌కి తన స్నేహితులను చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. మార్కెట్లోకి కొత్తగా వచ్చే సెల్‌ఫోన్లు, బైకులూ అన్నీ వాళ్ల దగ్గర ఉంటాయి. సెలవులు వస్తే చాలు- దూర ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్లిపోతుంటారు. సంతోషమంటే వాళ్లదే అనుకుంటూ ఉంటాడు తుషార్. ఒక్కోసారి తనను వాళ్లతో పోల్చుకుని బాధపడుతుంటాడు. ఈమధ్య స్మార్ట్‌ఫోన్ కొనుక్కోవాలనే కోరిక బాగా పెరిగిపోయింది. తండ్రి అప్పుడప్పుడూ ఇచ్చిన డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తూ కొంత మొత్తాన్ని కూడబెట్టాడు కూడా. తొందరలోనే తన చేతిలోనూ స్మార్ట్ ఫోన్ ఉంటుందని ఊహించుకుంటేనే ఉత్సాహంతో అతడికి నిద్రపట్టడం లేదు.

ఒకరోజు స్నేహితుడు సాగర్ దిగులుగా కనిపించడంతో కారణమడిగాడు తుషార్. అతడు బాధపడుతూ.. 'నాన్నకు యాక్సిడెంట్ అయ్యి చాలా డబ్బు ఖర్చయ్యింది. కాలేజీ ఫీజు కట్టలేకపోయా. పరీక్షలు దగ్గరపడుతున్నాయి. ఇప్పుడు హాల్‌టికెట్ ఇవ్వమూ అంటున్నారు. ఏంచేయాలో అర్థంకావడంలేదు' అంటూ వాపోయాడు.

అతడి పరిస్థితిని చూసి జాలిపడ్డ తుషార్ మనసులో ఒక ఆలోచన మెరిసింది. దాన్ని మర్నాడే అమలు చేసి.. స్నేహితుడి చేతిలో కాలేజీ ఫీజు కట్టిన రశీదు ఉంచాడు. స్నేహితుడు చేసిన పనికి ఆశ్చర్యపోయిన సాగర్.. 'సమయానికి ఫీజు కట్టి కష్టం నుంచి గట్టెక్కించావని పదేపదే కృతజ్ఞతలు చెప్పాడు. ఇతరులకు సాయపడటంలో గొప్ప సంతోషం దాగుంటుందన్న విషయం మొదటిసారి తుషార్‌కు అనుభవంలోకి వచ్చింది. 'నిజమైన సంతోషం సెల్‌ఫోన్ లాంటి వస్తువులు కొనుక్కుంటేనే ఉంటుందని ఇంతకాలం భ్రమ పడ్డాను. వస్తువులూ, పార్టీలూ సౌకర్యాన్నీ, సంతోషాన్నీ తాత్కాలికంగా ఇవ్వొచ్చేమోగానీ.. ఇంతటి ఆనందాన్ని మాత్రం ఇవ్వలేవు' అనుకున్నాడు మనస్ఫూర్తిగా.

నేవీలో బీటెక్, ఉద్యోగం

ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉచితంగా బీటెక్ పూర్తిచేసుకుని, భారతీయ నౌకాదళం (నేవీ)లో సబ్ లెఫ్టినెంట్ హోదాతో ఉద్యోగంలో చేరే అవకాశం వచ్చింది. జేఈఈ మెయిన్స్ ర్యాంక్, ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలతో నియామకాలుంటాయి. ఇలా అవకాశం వచ్చినవారికి పుస్తకాలు, యూనిఫారం, వసతి, భోజనం అన్నీ ఉచితంగానే అందుతాయి. కోర్సు విజయవంతంగా పూర్తిచేసుకున్నవారికి జేఎన్‌యూ, న్యూదిల్లీ ఇంజినీరింగ్ పట్టా అందిస్తుంది. నేవీ 10+2 టెక్నికల్ క్యాడెట్ ఎంట్రీ పూర్తి వివరాలు..



జేఈఈ-2023 మెయిన్ ర్యాంకుతో దరఖాస్తులను పడపోస్తారు. ఇందులో అవకాశం వచ్చినవారికి సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ)... బెంగళూరు, భోపాల్, కోల్‌కతా, విశాఖపట్నంల్లో ఏదో ఒక చోట అక్టోబరు/ నవంబరులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది. ఇవి రెండు దశల్లో 5 రోజులు కొనసాగుతాయి. తొలిరోజు స్టేజ్-1 పరీక్షలో భాగంగా ఇంటెలిజెన్స్ టెస్టు, పిక్చర్ పెర్సెప్షన్ టెస్టు, గ్రూప్ డిస్కషన్ ఉంటాయి. ఇందులో అర్హత సాధించినవారికే మిగిలిన 4 రోజులు స్టేజ్-2 ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగా సైకలాజికల్ పరీక్షలు, గ్రూప్ పరీక్షలు, మౌఖిక పరీక్ష ఉంటాయి. వీటిలో విజయవంతమైనవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులోనూ మెరిసినవారిని తుది నియామకాలకు పరిగణనలోకి తీసుకుంటారు. ఎస్ఎస్‌బీలో సాధించిన మెరిట్ ప్రకారం అర్హులకు అవకాశం కల్పిస్తారు.

శిక్షణ జనవరిలో

వీరికి శిక్షణ తరగతులు జనవరి 2024 నుంచి ప్రారంభమవుతాయి. ఇండియన్ నేవల్ అకాడెమీ, ఎజిమాల (కేరళ)లో బీటెక్ అప్లైడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ లేదా మెకానికల్ ఇంజినీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కోర్సుల్లోకి తీసుకుంటారు. చదువుతోపాటు వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫారం అన్నీ ఉచితంగా అందిస్తారు. విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకున్నవారికి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)-న్యూదిల్లీ ఇంజినీరింగ్ డిగ్రీని అందిస్తుంది. అనంతరం సబ్ లెఫ్టినెంట్ హోదాతో నేవీలో విధుల్లోకి తీసుకుంటారు. చేరిన కోర్సును అనుసరించి వీరికి ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ లేదా ఎడ్యుకేషన్ బ్రాంచ్ కేటాయిస్తారు.

లెవెల్ 10 మూలవేతనం అంటే రూ.56,100 అందుతుంది. మిలిటరీ సర్వీస్ పే రూ.15,500 చెల్లిస్తారు. డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు ఉంటాయి. ఈ సమయంలో అన్నీ కలిపి గరిష్ఠంగా రూ.లక్ష వరకు జీతం అందుకోవచ్చు. దీంతోపాటు పిల్లల చదువులకు ప్రోత్సాహకాలు, కుటుంబానికి ఆరోగ్య బీమా, ప్రయాణ ఛార్జీల్లో రాయితీలు, తక్కువ ధరకు క్యాంటీన్ సామగ్రి, తక్కువ వడ్డీకి గృహ, వాహన రుణాలు..మొదలైనవి పొందవచ్చు. 60 వార్షిక, 20 సాధారణ సెలవులు లభిస్తాయి.

ఖాళీలు: 30. (వీటిలో గరిష్ఠంగా 9 మహిళలకు).
విద్యార్హత: ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్‌లో 70 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు పదోతరగతి లేదా ఇంటర్ ఇంగ్లిష్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించాలి. వీటితోపాటు అభ్యర్థులు జేఈఈ మెయిన్-2023లో అర్హత సాధించడం తప్పనిసరి. అవివాహితులే అర్హులు. ఎత్తు కనీసం 157 సెం.మీ. ఉండాలి. అలాగే ఎత్తుకు తగ్గ బరువు తప్పనిసరి.
వయసు: జులై 2, 2004 - జనవరి 1, 2007 మధ్య జన్మించినవారు అర్హులు
ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ: జూన్ 30 వరకు.
వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in/

త్వరలో ఇంటర్వ్యూలు

వర్క్ ఫ్రమ్ హోమ్

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: నృత్య
స్టైపెండ్: నెలక